# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బజార్‌హత్నూర్: లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బజార్‌హత్నూర్, ఆగస్టు 13: బజార్‌హత్నూర్‌కు చెందిన బొమ్మెత చందర్‌కు రూ.18వేలు, కిర్తి రాజుకు రూ.60వేలు సీఎం సహాయనిధి కింద మంజూరయ్యాయి. మంగళవారం నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన సంఘం మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బోథ్, ఆగస్టు 13 : సొనాల గ్రామానికి చెందిన సకారాంకు సీఎంఆర్ఎఫ్ కింద రూ.60 వేలు మంజూరయ్యాయి. నేరడిగొండలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్ లబ్ధిదారుడికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీటీసీకి పరామర్శ

బోథ్, ఆగస్టు 13: సాకెర గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జాదవ్ నానాజీ ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ మంగళవారం గ్రామానికి వెళ్లి నానాజీని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీటీసీ రాయలు, భీంరావ్, సదానంద్, శ్రీధర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, సురేందర్, సద్దాం, శ్రీకాంత్, పాండు ఉన్నారు.

### గురుదేవ్ సేవాశ్రమంలో పూజలు

నేరడిగొండ, ఆగస్టు 13 : కుమారి గ్రామంలోని గురుదేవ్ సేవాశ్రమాన్ని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ దర్శించుకున్నారు. అనంతరం ఆశ్రమంలో మొక్కలు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడి సమస్యలపై ఆరా తీశారు. ఆయన వెంట కుమారి పీఏసీఎస్ చైర్మన్ రమేశ్, మాజీ ఎంపీపీ సజన్, నాయకులు సురేందర్, పాండు, శ్రీకాంత్ ఉన్నారు.

# 'స్వచ్ఛదనం- పచ్చదనం' నిరంతరం కొనసాగించాలి

సోన్, ఆగస్టు 13 : స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాల అదనపు కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమం, మహిళా శక్తి, పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత గురించి విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రత్యేకాధికారులు తమ మండలాలు, గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పథకాల అమలుకు చర్యలు చేపట్టాలన్నారు. మహిళా స్వయం సహాయక బృందాల్లో చేరడం వలన ప్రయోజనాలపై మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి ఇప్పటికే గ్రామాల్లో 89 స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేశామని రాబోయే రోజుల్లో మరిన్ని స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈఓ గోవింద్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీపీవో శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కూచిపూడి నృత్యంలో చిన్నారి ప్రతిభ

అవార్డు,ప్రశంసాపత్రంతో వినాన్షి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 13 : యాద్రాది భువనగిరి జిల్లాలో భద్రాద్రి సాంస్కృతిక వారధి ఆధ్వర్యంలో శ్రీ స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కూచిపూడి నృత్యంలో నిర్మల్‌లోని శాస్త్రినగర్ కాలనీకి చెందిన బీ వినాన్షి ప్రతిభ కనబర్చింది. నిర్వాహకులు చిన్నారికి అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అత్యుత్తమ నాట్య ప్రదర్శన చేసిన చిన్నారిని పలువురు అభినందించారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

నార్నూర్, ఆగస్టు 13: మండల కేంద్రంలోని దుర్గనగర్ కాలనీకి చెందిన రాథోడ్ ప్రకాశ్ తెర్వీ(పెద్దకర్మ) కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ మాజీ చైర్మన్ పాల్గొని ప్రకాశ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జేపీసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తమ్, మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్, బంజారా సేవా సంఘ్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డినాయక్, పీఏసీఎస్ చైర్మన్ సురేశ్, మాజీ జడ్పీటీసీ రూపావతిజ్ఞానోబా పుష్కర్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ శ్రీరామ్‌నాయక్, న్యాయవాది బానోత్ జగన్, నాయకులు ఉన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

ఎదులాపురం, ఆగస్టు 13 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆర్టీసీ కార్గోలో కమీషన్ మీద ఏజెంట్లను నియమించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సెక్యూరిటీ డిపాజిట్ కింద గ్రామ, మండల స్థాయిలో రూ.1000, జిల్లా స్థాయిలో రూ.5000 చేయాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఆదిలాబాద్, ఉట్నూర్ డిపో 9154298531, నిర్మల్, భైంసా 9154298547, ఆసిఫాబాద్ 9154298534, మంచిర్యాల 9154298541, ఆర్ఎం ఆఫీసు ఆదిలాబాద్ 9154298553 నంబర్లను సంప్రదించాలని సూచించారు. అదే విధంగా రాఖీ పండుగ సందర్భంగా తమ కుటుంబ సభ్యులకు రాఖీలు, స్వీట్లు పంపించడానికి కార్గో సేవలు అందుబాటులోకి ఉంచినట్లు పేర్కొన్నారు.

### ఈవీఎం గోదాం తనిఖీ

ఎదులాపురం, ఆగస్టు 13 : ఆదిలాబాద్‌లోని టీటీడీసీ, శాంతినగర్‌లోని ఈవీఎం గోదాంలను కలెక్టర్ రాజర్షి షా తనిఖీ చేశారు. అలాగే శిక్షణ కేంద్రంలోని ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాల సభ్యులకు యూనిఫాం, బల్క్ కంటింగ్ ఇస్తున్న శిక్షణను పరిశీలించారు.

### యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక

బజార్‌హత్నూర్, ఆగస్టు 13: బజార్‌హత్నూర్‌లోని యువ చైతన్య యువజన సంఘం కార్యవర్గాన్ని ఆసంఘం సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిల్కూరి శరత్‌కృష్ణ, ఉపాధ్యక్షులుగా అశోక్, బాల నగేశ్, గౌరవాధ్యక్షులుగా రాజేశ్వర్, లక్ష్మణ్, కోశాధికారులుగా బత్తిని సాయికృష్ణ, నరేశ్, ప్రధాన కార్యదర్శులుగా బాలేరావ్ నగేశ్, ధనుంజయ్, విశ్వేశ్వర్, ప్రశాంత్, ఉదయ్, మణికంఠ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

### ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

జైనథ్, ఆగస్టు 13: మండలంలోని గ్రామాల్లో ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ తమ ఇండ్లపైన జాతీయ జెండాలు ఎగురవేయాలని పార్టీ మండలాధ్యక్షుడు రాందాస్ అన్నారు. హర్ ఘర్ తిరంగా జెండా కార్యక్రమంలో భాగంగా మంగళవారం బెల్గావ్ గ్రామంలో ప్రజలకు జాతీయ జెండాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సురేశ్‌రెడ్డి, ప్రశాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వృథాగా మిషన్ భగీరథ నీరు

వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

ఎదులాపురం, ఆగస్టు 13: ఆదిలాబాద్‌లోని 44వ వార్డులో మిషన్ భగీరథ పైపులైన్ పగిలి నీరు వృథాగా పోతుంది. లీకేజీ జరిగిన ప్రాంతంలో నీరంతా రోడ్లపైకి రావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి లీకేజీ మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### బోథ్ ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా వివేక్

బోథ్, ఆగస్టు 13 : బోథ్ ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా మెస్రం వివేక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన బదిలీల్లో భాగంగా ఇక్కడ సబ్ రిజిస్టర్‌గా పని చేస్తున్న సాయినాథ్ బదిలీ అయ్యారు. రెగ్యూలర్ సబ్ రిజిస్టర్‌ను నియమించకపోవడంతో వివేక్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్న ప్రజలు నేరుగా సంప్రదించాలని పేర్కొన్నారు.

### ఆదర్శ పాఠశాలలో స్వాగతోత్సవం

కుంటాల, ఆగస్టు 13 : కుంటాలలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతోత్సవం నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### హైదరాబాద్‌కు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నిర్మల్ అర్బన్, ఆగస్టు 13 : ఎస్సీ వర్గీకరణ సాధించిన తర్వాత మొదటి సారిగా హైదరాబాద్‌లో అడుగు పెడుతున్న మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికేందుకు నిర్మల్ జిల్లా ఎమ్మార్పీస్ నాయకులు శనిగారపు రవి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఎన్టీఆర్ స్టేడియం నుంచి 50 మంది నాయకులు ప్రత్యేక బస్సుల్లో బయలుదేరి వెళ్లారు.

### స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు

నిర్మల్ అర్బన్, ఆగస్టు 13 : నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో గురువారం నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పరేడ్, విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఆయా శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శనకు స్టేడియాన్ని ముస్తాబు చేస్తున్నారు. వేడుకలను తిలకించేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### ప్రభుత్వ దవాఖాన పనులు వేగవంతం చేయండి

ముథోల్, ఆగస్టు 13 : ముథోల్‌లో 30 పడకల దవాఖాన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా అధ్యక్షుడు గైని సాయి మోహన్ కోరారు. మంగళవారం ముథోల్‌లో దవాఖాన నిర్మాణ పనులను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. ఆయన వెంట తీన్మార్ మల్లన్న టీం సభ్యులు సాయన్న, లక్ష్మణ్, రాజు, తారాచంద్ ఉన్నారు.

### టై, బెల్టుల పంపిణీ

కుంటాల, ఆగస్టు 13 : మండలంలోని ఓలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇదే పాఠశాలకు ఇటీవల ఉద్యోగోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయుడు తాటి సోమేశ్వర్ మంగళవారం టై, బెల్టులు పంపిణీ చేశారు. గ్రామస్తులు సోమేశ్వర్‌ను అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఖనీష్ ఫాతిమా, మాజీ ఎంపీటీసీ ఖాతా రవి, ప్రధానోపాధ్యాయుడు రాజేశ్ కుమార్, రవీందర్, భరత్ రాజ్, నాయకుడు నవీన్ పాల్గొన్నారు.

### ఆశ్రమ పాఠశాల సందర్శన

తానూర్, ఆగస్టు 13 : తానూర్‌లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను మంగళవారం మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ సమద్ సందర్శించారు. వంటశాలలో విద్యార్థులకు వండిన వంటలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, నాణ్యమైన విద్యను అందించాలని ప్రధానోపాధ్యాయుడు మురళికి సూచించారు.

### ఘనంగా హర్ ఘర్ తిరంగా

ఎదులాపురం : జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు, విద్యార్థులు

ఎదులాపురం, ఆగస్టు 13 : జాతీయ సమైక్యతను పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రాష్ట్ర గీత్ ఏక్ సాత్‌లో భాగంగా మంగళవారం ఆదిలాబాద్‌లోని వినాయక్ చౌక్‌లో విద్యార్థులు, పార్టీ నాయకులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అంతకుముందు జాతీయ జెండాలను చేత పట్టుకొని వినాయక్ చౌక్ నుంచి నేతాజీ చౌక్ వరకు ర్యాలీ తీశారు. నేతాజీ విగ్రహానికి శుద్ధి చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రతి పౌరుడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తమ ఇండ్లపై జాతీయ జెండాలు ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆదినాథ్, లాలా మున్న, వేదావ్యాస్, దినేశ్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

ఎదులాపురం, ఆగస్టు 13 : ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ ,కామర్స్ నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగం ప్రారంభించారు. కార్యక్రమంలోఎన్‌సీసీ కేర్ టేకర్ చంద్రకాంత్, ఎన్ఎస్ఎస్ పీవో స్వప్న, సీనియర్ అధ్యాపకులు గణపతి రఘు, కోటయ్య, బోధన, బోధనేతర సిబ్బంది, కెడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు

భైంసా, ఆగస్టు 13: హర్ ఘర్ తిరంగాలో భాగంగా భైంసాలో బీజేపీ ఆధ్వర్యంలో ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ నుంచి ద్విచక్రవాహనాల ర్యాలీ తీశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మల్లేశ్, నాయకులు పాల్గొన్నారు.

### ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం దిశగా సాగాలి

ఎదులాపురం, ఆగస్టు 13 : బీసీలు ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం దిశగా సాగాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిలాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పథకానికి దరఖాస్తు చేసుకునే విధానంతో పాటు బ్యాంకు సేవల గురించి అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీల హక్కులు, అభివృద్ధి అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చిక్కాల దత్తు, శ్రీనివాస్, బీజేపీ జిల్లా కార్యదర్శి ఆదినాథ్, పీఎం విశ్వకర్మ పీఎస్సీ స్టేట్ హెడ్ రాజేందర్, సోషల్ మెంబర్ శ్రీనివాస్, ఎస్‌బీఐ బిజినెస్ కరస్పాండెంట్ అంబాజీ, బీసీ సంఘం, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌ను కలిసిన సంఘాల నాయకులు

ఎదులాపురం, ఆగస్టు 13: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని పరేడ్ గ్రౌండ్‌లోని అన్ని కార్యాలయాల్లో పెట్టాలని జిల్లా కలెక్టర్‌కు సాయంత్రం సమావేశ మందిరంలో నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే కలెక్టర్ సర్క్యూలర్ జారీ చేసినప్పటికీ పదే పదే ప్రతి సారి చిత్రపటం పెట్టకపోవడం పలు సంఘాలు నిరసన ప్రకటిస్తున్నాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘాల ప్రతినిధులు రత్నజడే ప్రజ్ఞాకుమార్, బాల శంకర్ కృష్ణ, దయానంద్ కాంబ్లే, ఉజ్వల దూడే, మాయవతి ససాని, సత్యం, వేణు, రవికుమార్ పాల్గొన్నారు.

### అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఎదులాపురం, ఆగస్టు 13: ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థలో పని చేసేందుకు అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆదిలాబాద్ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 14 నుంచి 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పూర్తి బయోడేటా, ఫొటోతో పాటు విద్యార్హతకు సంబంధించిన జిరాక్స్ కాపీలను జత పరిచి ప్రిన్సిపాల్ జిల్లా విద్యా శిక్షణ సంస్థ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

### మక్క సాగుపై అవగాహన

ఎదులాపురం, ఆగస్టు 13 : రైతుల సందేహాలు, వ్యవసాయంలో మెళకువలపై మంగళవారం మావలలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ చేపట్టే రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు మక్కజొన్న సాగు, రైతులు అవలంబించాల్సిన పద్ధతులు, జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఏఈవో కంది గంగారెడ్డి, ఏవో విశ్వామిత్ర వెండి, ధర్మపురి, మావల మండలాధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేశ్, ప్రభాకర్, నాగన్న, రైతులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఓపీ విభాగంలో మందులను పరిశీలిస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ టౌన్, ఆగస్టు 13 : ప్రజలకు మంచి వైద్య సేవలు అందేలా ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ సూచించారు. మంగళవారం ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానను తనిఖీ చేశారు. ఓపీ విభాగం, జనరల్ వార్డులను పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. రోగులకు ఇటీవల కాలం చెల్లిన మందులు వినియోగించడం దూరదృష్టకరమని మరోసారి అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వైద్యులకు సూచించారు. గడువుకు దగ్గరగా ఉన్న మందులను విడిగా ఉంచి పర్యవేక్షించాలని సూచించారు. రోగులకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానకు సంబంధించిన సమస్యలు త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం నాయకులు, ప్రజాప్రతినిధులు, దవాఖాన పర్యవేక్షకులు డాక్టర్ వంశీమాధవ్ ఉన్నారు.

### గురుకుల పాఠశాల తనిఖీ

ఖానాపూర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే వెడ్మ జొజ్జుపటేల్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతులపై ఆరా తీశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం నాణ్యతగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం తరగతి గదుల్లో ఫ్యాన్లు , విద్యుత్ దీపాలు లేవని రాత్రి వేళల్లో దోమల్లో విద్యార్థులు నిద్రిస్తున్నారని సిబ్బందిపై మండిపడ్డారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించకపోతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం, నాయకులు దయానంద్, రమేశ్, సత్యం, ఉపాధ్యాయులు ఉన్నారు.

### బీఆర్ఎస్ కార్యాలయంలో శ్రమదానం

ఎదులాపురం, ఆగస్టు 13: జైనథ్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బట్టు సతీశ్ పార్టీపై ఉన్న అభిమానాన్ని వినూత్న రీతిలో చాటుకున్నారు. ఆదిలాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పచ్చదనం, పరిశుభ్రతలో భాగంగా చేపడుతున్న పిచ్చి మొక్కల తొలగింపులో కార్యకర్తలు పాలు పంచుకున్నారు. పార్టీ కార్యాలయానికి వచ్చే కార్యకర్తలకు దోమల వల్ల హాని కల్గకుండా గడ్డి మందుతో పాటు దోమల మందు పిచికారీ చేశారు. ఈ సేవ కార్యక్రమానికి పలువురు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మాజీమంత్రి జోగు రామన్న నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బట్టు సతీశ్ పేర్కొన్నారు.

### దివ్యాంగులకు బస్‌పాసులు అందజేత

బోథ్, ఆగస్టు 13 : సొనాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి ఆదేశాల మేరకు దివ్యాంగులకు రాయితీ బస్ పాసులు అందజేశారు. కండక్టర్ గొల్లపల్లి సాయన్న దివ్యాంగుల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారికి బస్ పాసులు అందజేశారు. కార్యక్రమంలో అమృత్‌రావ్ పాటిల్, భీంరావ్ పాటిల్, మునేశ్వర్ సోమన్న, రామగిరి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూమిని ఆక్రమించిన, మొరం తవ్వకాలు చేపట్టిన చర్యలు

నార్నూర్, ఆగస్టు 13 : ప్రభుత్వ భూములు ఆక్రమించిన, మొరం తవ్వకాలు చేపట్టిన చర్యలు తప్పవని తహసీల్దార్ జాడి రాజలింగం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జీన్‌గూడ సమీపంలోని ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కబ్జా చేసినట్లు, మొరం తవ్వకాలు చేపట్టినట్లు దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక్కడ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

### ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

పెంబి, ఆగస్టు 13: వేసవిలో కూలీలు చేపట్టిన ఉపాధి హామీ పనుల డబ్బులు వెంటనే చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకుడు తొడసం శంభు డిమాండ్ చెశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక్కొక్కరు 10 వారాలు పాటు పనులకు వెళ్లితే 3–4 వారాలు మాత్రమే డబ్బులు చెల్లించారన్నారు. దీంతో కూలీలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ప్రతి కూలీకి చేపట్టిన పనులకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు టేకం ధర్మరాజు పాల్గొన్నారు.

### నమూనా ఎన్నికలు

మాట్లాడుతున్న ఆర్డీవో కోమల్ రెడ్డి

భైంసా, ఆగస్టు 13 : భైంసాలోని వేదం పాఠశాలలో మంగళవారం నమూనా ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కోమల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు లీడర్లను ఎన్నుకున్నారు. పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఎస్సీ కార్పొరేషన్ ఈడీని కలిసిన నాయకులు

జైనథ్, ఆగస్టు 13: జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా మనోహర్‌రావు నియమితులయ్యారు. ఆయనను పార్డి(కే) గ్రామానికి చెందిన బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అస్తక్ సుభాష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పార్డి(కే) గ్రామస్తులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

భైంసా, ఆగస్టు 13 : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే మహేందర్ అన్నారు. మంగళవారం విద్యార్థులచే ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని అన్నారు. అంతేగాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని అనేక హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. నేటికి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖమంత్రిని నియమించకపోవడం చాలా సిగ్గుచేటని విమర్శించారు. అంతేగాకుండా అద్దె భవనాల్లో కొనసాగుతున్న కాలేజీ హాస్టళ్లకు ప్రభుత్వ పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్, రాజారాం, రుద్రప్రతాప్‌పాల్గొన్నారు.

### రోడ్డుకు మరమ్మతులు

జేసీబీతో రోడ్డు మరమ్మతులు

లోకేశ్వరం, ఆగస్టు 13: కనకాపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయం నుంచి బీరప్ప వరకు పంట చేన్లకు వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయంతో అస్తవ్యస్తంగా మారింది. దీంతో రైతులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర అవస్థలు పడ్డారు. ఇది గమనించిన గిర్మాయి చిన్నదేవన్న తన సొంత ఖర్చుతో జేసీబీ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలు తొలగించి రోడ్డును చదును చేయించారు. అతడిని రైతులు అభినందించారు.

### ఎస్సీ వర్గీకరణ బిల్లు రద్దు చేయాలి

తానూర్, ఆగస్టు 13 : సుప్రీంకోర్టు ఇటీవల ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తానూర్‌లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బుద్ధవిహార్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ తీసి శాంతియుత నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ లింగమూర్తికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు పవార్ సాయినాథ్, భీంరావ్, సునీల్, మహేశ్, లక్ష్మణ్, సందీప్, దీపక్, భగవాన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### మందకృష్ణ స్వాగతంలో జిల్లా కమిటీ సభ్యులు

ఎదులాపురం, ఆగస్టు 13 : ఎస్సీ వర్గీకరణ సాధించిన తర్వాత మొదటి సారిగా ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన మంద కృష్ణకు మంగళవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేశ్ మాదిగ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఘనస్వాగతం పలికారు. ఇక్కడ నాయకురాలు శ్రీరాముల రాజక్క, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కల్లపల్లి ప్రేమ్ రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీను, నవీన్, జిల్లా కార్యదర్శి శ్రీను, తదితరులు ఉనారు.

### తోపుడు బండ్ల వివాదం

ఎదులాపురం, ఆగస్టు 13 : ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ చౌక్ వద్ద తోపుడు బండ్ల విషయమై మంగళవారం వివాదం నెలకొంది. అక్కడ డివైడర్ పక్కన రోడ్డును అనుకొని దుకాణాలు ఏర్పాటు చేయడంతో రోడ్డు ఇరుకుగా మారి రాకపోకలకు ఇబ్బందులు మారాయి. గమనించిన ఎస్పీ రహదారి పక్కన ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని ఆదేశించారు. దీంతో ట్రాఫిక్ సీఐ ప్రణయ్ దుకాణాలను తొలగించే యత్నం చేయగా ఎంఐఎం నేతలు అడ్డుకున్నారు. ఈ విషయమై పోలీసులు, నాయకుల మధ్య స్వల్ప వివాదం నెలకొంది.

### గిరి గ్రామాల్లో ఆదివాసుల శివబోడి పూజలు

ఇంద్రవెల్లి, ఆగస్టు 13: మండలంలోని గిరిజన గ్రామాల్లో శ్రావణ మాసం పురస్కరించుకొని ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో శివబోడి పూజలు నిర్వహించారు. మంగళవారం గట్టెపల్లి, టెకిడిగూడ, కొలాంగూడ, చిత్తగూడ, హనుమాన్‌గూడ గ్రామాలకు చెందిన ఆదివాసీ గిరిజనులు గ్రామపొలిమేరలో గల గ్రామశివరం దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు కుమ్ర జొంగర్‌రావ్, ఆత్రం గోవింద్, రాంషావ్ పాల్గొన్నారు.

### జోనల్ స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నిర్మల్ అర్బన్, ఆగస్టు 13 : జోనల్ స్థాయి బాక్సింగ్ పోటీల్లో నిర్మల్ అర్బన్ కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ కనబర్చి బంగారు, వెండి పతకాలు సాధించినట్లు పాఠశాల ఎస్‌వో సుజాత తెలిపారు. పాఠశాలకు చెందిన వనజ, శ్రావణి, అక్షయ, నందిని. అశ్విత, హర్షిత, మైత్రి, జోత్స్నలు బంగారు పతకాలు, అనన్య రజత పతకం సాధించారని పేర్కొన్నారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

### నిర్మల్ టైలర్స్ అసోసియేషన్ కార్యవర్గం

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 13: నిర్మల్‌లో మంగళవారం టైలర్స్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. గౌరవాధ్యక్షుడిగా సామల శ్రీనివాస్, అధ్యక్షుడిగా శ్రీరామ్ ముత్యం, కార్యదర్శిగా నరేందర్, కోశాధికారిగా రాజేందర్ ఎన్నికయ్యారు.

### నాయీ బ్రాహ్మణ సేవా సంఘం...

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 13: నిర్మల్‌లోని నాయీబ్రాహ్మణ సేవా సంఘంలో మంగళవారం కిషన్, ఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. గౌరవాధ్యక్షుడిగా వీ రాము, అధ్యక్షుడిగా సేరాల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా సాయినాథ్, కోశాధికారిగా సేరాల భూమన్న, ఉపాధ్యక్షులుగా మురళి, అశోక్, ఉప కార్యదర్శులుగా ప్రసాద్, గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా ఆవునూరి రవి, సలహా సభ్యులను ఎన్నుకున్నారు.

### ఒడ్డెర కుల సంఘం..

సోన్, ఆగస్టు 13 : నిర్మల్ జిల్లా ఒడ్డెర సంఘం ఆధ్వర్యంలో జిల్లా, టౌన్, జిల్లా యూత్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా దుండగుల సాయిలు, ఉపాధ్యక్షుడిగా ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా రవీందర్, కార్యదర్శిగా లక్ష్మణ్, యూత్ అధ్యక్షుడిగా టీ మారుతి, టౌన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్, టౌన్ మహిళా అధ్యక్షురాలిగా పద్మ, జిల్లా సలహాదారులుగా పోశెట్టి, శ్రీనివాస్, ముఖ్య సలహాదారుడిగా కుంచపు పోశెట్టి, సలహాదారులుగా నాగన్న, రవి, రాజు, సురేశ్, సత్యనారాయణ, ఎల్లయ్య, గంగాధర్, చిన్నయ్య, ఎల్లయ్య, రమేశ్, పోశెట్టి, తదితరులను ఎన్నుకున్నారు.

### హిందూ ఉత్సవ సమితి..

హిందూ ఉత్సవ సమితి కార్యవర్గ సభ్యులు

భైంసా, ఆగస్టు 13 : భైంసాలోని నర్సింహస్వామి ఆలయంలో హిందూ ఉత్సవ సమితి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెండెపు కాశీనాథ్, ప్రధాన కార్యదర్శిగా కపిల్, కోశాధికారిగా దత్తాత్రి, సహ కోశాధికారిగా సక్కెర శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కుంట రాజలింగు, తోట విజయ్, చందులాల్, తోట రాము, లంక గంగాధర్, సహ కార్యదర్శులుగా చింతపండు మహేశ్, శ్రీనివాస్, సుభాష్, శివ కుమార్, సలహా సభ్యులుగా సరికొండ గంగాధర్, డా. ముత్యం రెడ్డి, సుందర్ భయ్యా, కాండ్లి సాయినాథ్, కోర్వ చిన్నన్న, పాపన్న, బోయిగల్లి భోజన్న, న్యాయ సలహాదారులుగా తాడేవార్ సాయినాథ్, నిమ్మల ప్రవీణ్, సాంస్కృతిక కార్యక్రమాల అధ్యక్షులుగా గోపాల్, రాజేశ్వర్, నరేశ్, వెంకటేశ్, మీడియా ఇన్‌చార్జిగా మురళి, బాజేందర్, కమిటీ సభ్యులు, గౌరవ సలహాదారులను ఎన్నుకున్నారు.

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ముథోల్, ఆగస్టు 13: మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని ప్రధానోపాధ్యాయురాలు గీత అన్నారు. మంగళవారం ముథోల్‌లోని జడ్పీ బాలికల పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కవిత, స్వర్ణలత, అర్జున్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

### మండల విద్యార్థికి స్టేట్ రెండో ర్యాంక్


విజయ్‌కుమార్

బోథ్, ఆగస్టు 13: మండలంలోని పిప్పల్‌ధరి గ్రామానికి చెందిన మాల్వే విజయ్‌కుమార్ ఎంఏ పొలిటికల్ సైన్స్‌లో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించాడు. పీజీలో ప్రవేశం కోసం నిర్వహించిన సీపీజీఈటీ–24 పరీక్షల ఫలితాలు మంగళవారం వెల్లడయ్యాయి. విజయ్‌కుమార్ రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు దక్కించుకున్నాడు. విద్యార్థి ప్రతిభ పట్ల తోటి విద్యార్థులు, కుటుంబీకులు, మండల వాసులు అభినందించారు.

### రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తాంసి, ఆగస్టు 13: మండలంలోని రైతులు ప్రతి మంగళవారం ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాన శాస్త్రవేత్తల నుంచి అందించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రవీందర్ అన్నారు. మంగళవారం బండల్‌నాగాపూర్ రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు మొక్కజొన్న సాగు పద్ధతులు, ముఖ్య సూచనలు చేశారు. పురుగు మందుల నిర్వహణపై ప్రధాన శాస్త్రవేత్తల బృందం సలహాలు, సూచనలు రైతులకు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు వెంకటేశ్, శివప్రసాద్, యోగిరాజ్, రైతులు పాల్గొన్నారు.